ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 27 ఆగస్టు, 2025 | పేజీలు : 06

## గణనాథుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి : జగదీష్‌రెడ్డి



**ప్రజాపక్షం/సూర్యాపేట :** వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ఐక్యతతో పాటు భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నవరాత్రి వేడుకలను జరుపుకోవాలని కోరుతూ మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఎటువంటి విఘ్నాలు కలుగకుండా తెలంగాణ సమాజం ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఏక దంతుడి దీవెనలతో ప్రజలంతా శాంతి సౌభ్రాతృత్వాలు వెల్లివిరిసేలా గణపతి నవరాత్రోత్సవాలు జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అందరూ నిబంధనలు పాటించాలన్నారు. జాగ్రత్తగా జరుపుకోవాలన్నారు.

# ఆర్‌టిసి నిర్వాకం వల్లే శిథిలావస్థకు..

### బస్టాండ్‌ను వినియోగంలోకి తెచ్చి ప్రయాణికుల కష్టాలను తీర్చాలి : సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం/గరిడేపల్లి :** రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయలను ఖర్చు చేసి ప్రతి మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ఉండాలనే లక్ష్యంతో, గరిడేపల్లి మండల కేంద్రంలో కూడా ఆర్టీసీ బస్టాండ్ నిర్మించారని కానీ ఆర్టీసీ సంస్థ వారు పట్టించుకోకపోవడం వలన అది నేడు శిథిలావస్థకు చేరిందని వెంటనే దానిని మరమ్మత్తులు చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తేవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అర్టీసీ అధికారులను కోరారు. మంగళవారం గరిడేపల్లి మండల సిపిఐ సమితి ఆధ్వర్యంలో నిరుపయోగంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ధర్నా చేసి అనంతరం గరిడేపల్లి ఎస్ఐకి వినతిప్రతం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గరిడేపల్లి పోలీసు స్టేషన్ ఎదురుగా బస్సులను ఆపటం వలన ట్రాఫిక్ జామ్ అయి యాక్సిడెంట్లు జరుగుతున్నాయని, దీని వలన ప్రయాణికులు ప్రమాదాలబారిన పడుతున్నారని అన్నారు. ప్రజలకు ఉపయోగపడవల్సిన ఆర్టీసీ బస్టాండ్‌ను, పడావు పెట్టి వేరే చోట్ల బస్సులను నిలపడం వలన ప్రజలకు కూడా చాలా ఇబ్బంది అవుతుందన్నారు. లక్షలాధి రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించిన బస్టాండ్‌ను ప్రయాణికులకు అందుబాటులోకి తేవాల్సిన బాధ్యత ఆర్టీసీ అధికారులపై ఉందన్నారు. ఇప్పటికైన అధికారులు మేల్కొని బస్టాండ్‌ను ఉపయోగంలోకి తీసుకరాకపోతే సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటియుసి జిల్లా నాయకులు సుధాకర్ రెడ్డి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు బిల్లా కనకయ్య, పార్టీ మండల కార్యవర్గ సభ్యులు కుందూరు వెంకటరెడ్డి, పోకల ఆంజనేయులు, ప్రతాని సైదులు, పంగ గోవిందు, గోధుమల ఈశ్వరచారి, ముండ్ల కోటయ్య, షేక్ పీర్‌సాహెబ్, వేషాల ఆంజనేయులు, ఈదయ్య, నాగాచారి, కాశయ్య, సైదులు, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీకి నూతన పరికరాలు



**ప్రజాపక్షం/యాదాద్రి :** అర్హులైన వారికి పింఛన్ల పంపిణీ మరింత మెరుగ్గా జరిగేందుకు జిల్లాలోని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లకు కొత్త మొబైల్ ఫోన్లు, ఫింగర్ ప్రింట్ డివైస్లు ఇతర సాంకేతిక పరికరాలు కిట్లను మంగళవారం కలెక్టరేట్‌లో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 229 సెట్లు మంజూరయ్యాయని, ఆధునిక పరికరాల ద్వారా ఫేస్ రికగ్నిజేషన్ సులువుగా జరుగుతుందన్నారు. లేదంటే మంత్ర డివైస్ ద్వారా గాని ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా గాని ఫించను పంపిణీ చేయవచ్చన్నారు. అతి తక్కువ సమయంలో ఈ పరికరాలతో ఎక్కువ మందికి పింఛన్లు పంపించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి, పెన్షన్ ఏపిఓ శ్రీనివాస్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్స్ పాల్గొన్నారు.

## విధులను బహిష్కరించిన న్యాయవాదులు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** తరచుగా న్యాయవాదులపై జరుగుతున్న భౌతిక దాడులను హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు తీవ్రంగా ఖండిస్తూ మంగళవారం విధులను బహిష్కరించి కోర్టు మందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తీన్నీరు శ్రీకాంత్‌పై దుండగులు దాడి చేసి తీవ్రంగా గాయపర్చడం హేయమైన చర్యగా అభివర్ణించారు. చట్టపరిధిలో చట్టప్రకారం విధులు నిర్వహిస్తున్న న్యాయవాదులపై భౌతిక దాడులకు పాల్పడటం అత్యంత దుర్మార్గమన్నారు. న్యాయవాదుల రక్షణ కొరకు వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. తమ విధుల బహిష్కరణకు సహకరించవలసిందిగా రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి లక్ష్మీ శారద,సీనియర్ సివిల్ జడ్జీ రాధాకృష్ణ చౌహాన్,ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జీ మారుతి ప్రసాద్,మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జీ ఆయోషా సరీనాలకు న్యాయవాదులు వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియోషన్ ప్రధానకార్యదర్శి చనగాని యాదగిరి,ఉపాధ్యక్షులు జక్కుల నాగేశ్వరరావు,అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు,న్యాయవాదులు వట్టికూటి అంజయ్య,కమతం నాగార్జున,ఉదారి యాదగిరి, భూక్యా నగేష్ రాథోడ్,శ్రీను నాయక్,వెంకటేష్ నాయక్, రమణారెడ్డి, రామలక్ష్మా రెడ్డి,కొట్టు సురేష్,పాలేటి శ్రీనివాసరావు, చనగాని మహేష్ పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్య సేవలు

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజాపక్షం/మునుగోడు :**ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలకు గ్రామీణ ప్రాంత పేద ప్రజలే వైద్యం కోసం వస్తారని, వారికి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.మంగళవారం ఆమె మునుగోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఓపి రిజిస్టర్, ఏఎన్ సీ అలాగే ఈ డి డి , తదితర ఆమె పరిశీలించారు. సీజనల్ వ్యాధుల తో వచ్చిన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ తదితర వ్యాధుల రోగుల వివరాలు అడిగారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలను పెంచాలని, అలాగే తప్పనిసరిగా ఈ డి డి క్యాలెండర్ ప్రదర్శించాలని, ఏ ఎన్ సి చెకప్ లు రెగ్యులర్ గా నిర్వహించాలని, గర్భిణీ )లకు పౌష్టికాహారం తీసుకునే విధంగా అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు.చండూర్ ఆర్‌డిఓ శ్రీదేవి, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ తదితరులు ఉన్నారు.

# యూరియా కోసం బారులు



**ప్రజాపక్షం/ హాలియా:** ఈ ఖరీఫ్ సీజన్లో యూరియా కొరత ఏర్పడడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. మండలాలకు వచ్చే యూరియా ఏమాత్రం సరిపోకపోవడంతో యూరియాను దక్కించుకునేందుకు రైతులు ఉదయం నుంచే సహకార సంఘాల వద్ద బారులు తీరుతున్నారు. సోమవారం రాత్రి కొత్తపల్లి సహకార సంఘానికి 44 బస్తాలు యూరియా వచ్చింది. ఇది తెలుసుకున్న రైతులు మంగళవారం ఉదయం 6 గంటలకు క్యూలైన్ ఏర్పాటు చేసుకున్నారు. గంటల తరబడి నిలబడే ఓపిక లేని రైతులు తమ చెప్పులను క్యూ లైన్ లో ఏర్పాటు చేసుకోవడం గమనార్హం. మండలాలకు అరకొరగా వస్తున్న యూరియాతో రైతుల్లో తీవ్ర అసంతృప్తికి కారణమవుతుంది. బహిరంగ మార్కెట్లో యూరియా కొరత తీవ్రంగా ఉందని చెప్పడానికి కొన్ని ఎరువుల దుకాణాల వ్యాపారులు యూరియాను నిలువ చేసుకొని అధిక ధరలకు విక్రయించేందుకు చూస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు ఆయా మండలాలు సాగవుతున్న భూము ల వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటికి అనుగుణంగా ఎరువులను సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## విద్యార్థులకు నగదు పురస్కారం అందచేత

**ప్రజాపక్షం/ రామన్నపేట:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు, కళాశాల అభివృద్ధికి రసాయనశాస్త్ర అధ్యాపకులు ఉప్పల నరసింహారావు స్నేహితుడు ఎన్ఆర్ఐ పిల్లారిశెట్టి వంశీధర్ రూ.50వేలు అందచేశారు. కళాశాలలోని మొదటి బహుమతులు ప్రవల్లిక, హిమవర్షిని, దీరజ్‌కుమార్, స్వాతిలకు ఒక్కొక్కరికి రూ.5వేలు, రెండవ బహుమతులు శ్రావ్య, రేణుక, జక్రియాఫయాజ్, ఉమామహేశ్వర్, మానసలకు ఒక్కొక్కరికి రూ.2వేలు, కళాశాల అభివృద్ధికి రూ.20వేలు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జగదీష్, అధ్యాపకులు ప్రసూనదేవి, మాలె వెంకట్ రెడ్డి, కిరణ్, అశోక్‌రెడ్డి, శ్రవణ్, రాజేశ్వరితోపాటు వంశీధర్, కుసుమ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని వినతి



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండల పరిధిలోని కమ్మగూడ గ్రామంలో హిందూ స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కోరుతూ స్థానిక తహశీల్దారు జక్కర్తి శ్రీనివాసులుకు, న్యాయవాది వినోద్ వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం అంత్యక్రియలు నిర్వహిస్తున్న స్థలంలో కనీస సౌకర్యాలు లేవని, నిధులు కేటాయించి సరైన వసతులు కల్పించాలని కోరారు.

## విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన



**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక ఆదర్శ పాఠశాలను మంగళవారం స్థానిక ఎస్ఐ తేజం రెడ్డి సందర్శించి విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదువుతూ ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకొని లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాలు, గంజాయి, మత్తు పదార్థాలకు, సెల్ ఫోన్లకు విద్యార్థులు, యువత ఆకర్షితులు కాకుండా చదువుపై దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులపై ఒక కన్నేసి వారి ప్రవర్తనను ఎప్పటికప్పుడు పర్యావేక్షించాలని సూచించారు. ఈకార్యక్రమంలో రమేష్, పృథ్వీ, రమేష్, దశరథ, సోమన్న, సురేష్, బీబీజాన్, హేమలత, మహేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరత తీర్చాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న యూరియాను ప్రభుత్వం తీర్చాలని టీడీపీ నాయకుడు పోగుల సైదులుగౌడ్ అన్నారు. మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ వర్షాకాలం సీజన్‌లో యూరియా కొరతతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఖరీఫ్ సీజన్ ప్రారంభమై దాదాపు రెండు నెలలు అవుతున్నా రైతులకు ఎరువుల కొరత తీర్చడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం నెపం నెట్టడం మానుకోని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియాను అందించాలన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై ప్రచారం చేయాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద జిల్లాలో 3500 మందికి లబ్ధి చేకూర్చవచ్చని, ఇందుకుగాను అర్హులైన లబ్ధిదారులందరూ దరఖాస్తు చేసుకునే విధంగా జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మంగళవారం ఆమె జాతీయ కుటుంబ ప్రయోజన పథకం పై ఆర్‌డిఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ పథకం గురించి అందరూ తెలుసుకునే విధంగా తహసిల్దార్ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాల్లో ఫ్లెక్సీ బ్యానర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ పథకం కింద ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా సుమారు 2070 దరఖాస్తులు రావడం జరిగిందని, జిల్లాలో ఏప్రిల్,1,2017 నుండి చనిపోయిన వారు చాలామంది ఉంటారని, మరోసారి గ్రామ, మున్సిపల్ పట్టణ స్థాయిలో పరిశీలించి వివరాలను సేకరించి జాగ్రత్తగా నివేదికలు పంపించాలన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దారులు ,ఎంపీడీవోలు ఈ టెలికాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

## రాములు కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పట్టణంలోని చర్లపల్లికి చెందిన జేరిపోతుల రాములు మరణించడంతో మంగళవారం నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి వారి భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 10వేల రూపాయలు తక్షణ సహాయంగా అందించారు.ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ రాములు తనకు మొదటి నుండి ముఖ్యమైన అనుచరుడుగా మెలిగారని తనకు ఎంతో నమ్మకమైన వ్యక్తిగా పని చేశారని ఆయన మరణం తనకు వ్యక్తిగతంగాతీరనిలోటని అన్నారు.వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలియ చేశారు. ఆయన వెంట నాయకులు పిన్నపు రెడ్డి మధుసూదన్ రెడ్డి, దొడ్డి రమేష్,మండల నాయకులు కందుల లక్ష్మయ్య,ఊట్కూరు సందీప్ రెడ్డి, ఇస్రం రవి, కోడిదల శంకర్, బిళ్ళ కంటి నాగయ్య, నాగళ్ళ శ్రీను తదితరులు ఉన్నారు.

## బోధనకు టిఎల్ఎం తప్పనిసరి



**ప్రజాపక్షం/కోదాడ :** ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయిలో విద్యార్థులకు అర్థవంతమైన, సులభతరమైన, ఆకర్షణీయమైన బోధనకు టిఎల్ఎం తప్పనిసరని కోదాడ మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ అన్నారు. మంగళవారం శ్రీ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మండలస్థాయి టిఎల్ఎం ప్రదర్శనను ఆయన పరిశీలించి మాట్లాడారు. చుట్టూ పరిసరాలలో అతి తక్కువ ఖర్చుతో విద్యా బోధనకు సంబంధించిన బోధనోపకరణాలను ప్రతి పాఠశాల సబ్జెక్టు ఉపాధ్యాయులు సొంతంగా తయారు చేసి పాఠశాలలో ప్రదర్శించవల్సిన అవసరం ఉందన్నారు. టిఎల్ఎం తయారీలో ఉపాధ్యాయులు విద్యార్థుల భాగస్వామ్యం ఉండేటట్లు చూసుకోవాలని వివరించారు. ప్రధానోపాధ్యాయులందరూ అభ్యసనాభివృద్ధి కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులు అన్ని సబ్జెక్టులలో చదవడం రాయడం గణిత చతుర్విద ప్రక్రియలు సాధన కార్యక్రమాన్ని పూర్తి చేయవల్సి ఉన్నదని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజు, రామారావు, వెంకటేశ్వర్లు, మండల రిసోర్స్‌పర్సన్‌లు గడ్డం రవిచందర్, రామానాయక్, ఏ పద్మ, సుమయ్య, సిఆర్పీలు కోదాడ మండల స్థాయి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఇంటర్ బోర్డు జాయింట్ సెక్రటరీ



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** తెలంగాణ ఇంటర్‌బోర్డు డైరెక్టర్, సెక్రటరీ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు మంగళవారం ఇంటర్ బోర్డు ప్రత్యేక అధికారి ఎల్ భీమ్‌సింగ్ సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌ను మంగళవారం ఆయన కార్యాలయంలో కలిశారు. సూర్యాపేట జిల్లాలో ఇంటర్ విద్యకు సంబంధించి అంశాలపై చర్చించి వివరించారు. గత సంవత్సరం ఇంటర్ విద్యలో సూర్యాపేట జిల్లా సాధించిన ఉత్తీర్ణత శాతంపై చర్చించారు. ఈ సంవత్సరం ప్రభుత్వ కళాశాలలో జరిగిన ప్రవేశాలపై వివరించారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరమ్మత్తులకు సంబంధించిన సివిల్ వర్క్స్ తదితర పనులు, వాటి పురోగతి గురించి తెలిపారు. ఇటీవల ఇంటర్‌మీడియెట్ వ్యవస్థలో తీసుకొచ్చిన ఎఫ్ఆర్ఎస్ (ఫేస్ రికగ్నిషన్ సిస్టం) పద్ధతి ద్వారా విద్యార్థుల హాజరు శాతం పెరుగుతుందని పేర్కొన్నారు. అలాగే వచ్చే విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా తీసుకోవల్సిన చర్యలపై వచ్చే నెల 2న కలెక్టర్ రివ్యూమీటింగ్ నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డిఐఓ భాను నాయక్ ఉన్నారు.

## వీధి కుక్కల నియంత్రణపై అవగాహన

### రేబీస్ వ్యాధి నివారణకు నిరోధక టీకాలు తప్పనిసరి : మున్సిపల్ కమిషనర్ మల్లేశం

**ప్రజాపక్షం/చండూరు:** పట్టణాలలో విచ్చలవిడిగా తిరుగుతున్న వీధి కుక్కల నియంత్రణపై మంగళవారం చండూరు మున్సిపాలిటీలోని పలు ప్రభుత్వ ,ప్రైవేట్ పాఠశాలలోని విద్యార్థులకు కుక్కలు కాటు వేయడం ద్వార వచ్చే రేబిస్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు మున్సిపాలిటీ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం చండూరులో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వీధి కుక్కల నియంత్రణపై అవగాహన మరియు సాముహిక రేబిస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంను మున్సిపాలిటీలోని కస్తూర్బా గాంధీ పాఠశాల, సన్‌షైన్, అంగడిపేట ప్రైమరీ స్కూల్, గీతా విద్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కుక్కల రేబిస్ వ్యాధి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మల్లేశం, మండల ప్రత్యేకాధికారి నాగమల్లేశ్వరరావు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అరవింద్‌రెడ్డి, వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.





## మహిళల భద్రత కోసం షీటీం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మహిళల భద్రత, గౌరవం, స్వేచ్ఛ కోసం షీటీం పనిచేస్తుందని షీటీం ఏఎస్సై తబిత అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. సివిల్ డ్రెస్‌లో పనిచేసే పోలీసులతో ఈ టీమ్ ఉంటుందని, వీరు 24గంటలు అందుబాటులో ఉంటారని, మహిళలు తమ స్వేచ్ఛకు, గౌరవానికి భంగం కలుగుతున్నప్పుడు 100, 8712670235 నెంబర్ల ద్వారా, వాట్సాప్ ద్వారా సంప్రదించాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం రోడ్డుమీద, బస్సుల్లో, పబ్లిక్ ప్లేసుల్లో మహిళలపై వేదింపులను అరికట్టేందుకు నిరంతరం అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయుడు మలిగిరెడ్డి భీమార్జునరెడ్డి, షీటీం ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ షరీఫ్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రజలందరి బాధ్యత: ఎమ్మెల్యే, డీఎస్పీ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పర్యావరణ పరిరక్షణ ప్రజలందరి బాధ్యత అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డీఎస్పీ రాజశేఖర్‌రాజు, మున్సిపల్ కమీషనర్ జి.శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణి చేసి వారు మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలందరు మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని సూచించారు. ఉత్సవ కమిటీ సభ్యులు నవరాత్రి ఉత్సవాల్లో మండపాల వద్ద ధ్వని కాలుష్యం లేకుండా చూడాలన్నారు. పారిశుద్ధ్యం, వీది దీపాల కల్పనకు మున్సిపల్ సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్లు, మేనేజర్, పర్యావరణ ఇంజనీర్, మెప్మా సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు.

## చండూరు ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా మార్చాలి

### బిజెపి ఆధ్వర్యంలో ఆర్డీఓ శ్రీదేవికి వినతి



**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని తక్షణమే కూల్చి 30 పడకల ఆసుపత్రిగా పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేస్తూ చండూరు మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం చండూరు ఆర్డీఓ శ్రీదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆసుపత్రి శిథిలావస్థలో ఉండి కుంగిపోయె ప్రమాదంలో ఉన్నదన్నారు. శిలావస్థలో ఉన్న పిహెచ్‌సి సెం టర్‌ను వేరొక చోటుకి మార్చాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినా కూడా మార్చలేదని అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇబ్బందులు రాకుండా ఆసుపత్రిని వేరోకచోటుకు మార్చి శిథిలావస్థలో ఉన్న బిల్డింగ్‌ను కూల్చివేసి నూతన భవనాన్ని నిర్మించి 30 పడకల ఆసుపత్రిగా పునరుద్ధరణ చేయాలని ఆర్డీఓకు ఇచ్చిన వినతి పత్రంలో తెలియజేశామని పందుల సత్యం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కోమటి వీరేశం, భూతరాజు శ్రీహరి, బోడ ఆంజనేయులు, అన్నెపర్తి యాదగిరి, సామ వెంకట్ రెడ్డి, ఇరిగి ఆంజనేయులు, కల్లెం సురేందర్‌రెడ్డి, తడకమళ్ల శ్రీధర్, భూతరాజు స్వామి, సోమ శంకర్, కోమటి ఓంకారం, చేనగాని శేఖర్, మంచుకొండ సాగర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులకే ప్రాధాన్యత ఇవ్వాలి



**ప్రజాపక్షం/రామన్నపేట:** మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో యజ్ఞ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తులకు 108 గణపతి విగ్రహాలను స్థానిక తహసీల్దార్ లాల్‌బహదూర్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి, పర్యావరణం కాపాడడంతో యజ్ఞ ఫౌండేషన్ చేపట్టిన వినూత్న కార్యక్రమం అందరికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో డీటీ శైలజ, సీనియర్ అసిస్టెంట్ గాలయ్య, సంస్థల అధ్యక్షుడు పాలెం వెంకటేష్, ప్రతినిధులు మహేందర్‌కుమార్, హరినాద్, ఉదయ్‌కిరణ్, సాయి, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/చింతలపాలెం(మేళ్లచెరువు) :** మేళ్లచెరువు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు దేవాదాయ శాఖ ఉమ్మడి నల్లగొండ జిల్లా, బిసి వెల్ఫేర్, కాలుష్య నివారణ శాఖ, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా విద్యార్థులకు మట్టి గణపతి విగ్రహాలను దేవాలయ కార్యనిర్వహణాధికారి నాగెళ్ల శంభిరెడ్డి అందజేశారు. ఎంఈఓ వెంకటరెడ్డి, ఆర్ఐ జానకిరాంరెడ్డి, మాజీ హెచ్‌ఎం నారప రెడ్డి, దేవాలయం ముఖ్య అర్చకులు కొంకపాక శివ విష్ణువర్థన్‌శర్మ, దేవాలయ సిబ్బంది కొండారెడ్డి, నర సింహారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చింతలపాలెం :** చింతలపాలెం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో వినాయక చవితి వేడుకల సందర్భంగా మంగళవారం మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 200 మట్టి విగ్రహాలను మండల ప్రజలకు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు పర్యావరణానికి మేలు చేసే విధంగా మట్టి విగ్రహాలను ఇంటికి తీసుకెళ్లి వినాయక చవితి పర్వదినాన్ని జరుపుకోవాలని అధికారులకు సూచించారు. రసాయనాల మిశ్రమంతో తయారయ్యే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు పర్యావరణానికి హానికరమని, కాబట్టి మట్టి విగ్రహాలనే వినియోగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాలలో మంగళవారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిని కుమారి ఆధ్వర్యంలో విద్యార్థులకు మట్టి వినాయకులను తయారు చేసి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మట్టి వినాకులను ప్రతిష్టించి పూజించడం




ద్వారా పర్యావరణ కాలుష్యంతో పాటు, నీటి కాలుష్యం కాకుండా చూసుకోవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుడు వేణు, అంగన్‌వాడీ టీచర్ రేణుక, వాలంటీర్లు లావణ్య, నాగమణి, నాంచారమ్మ, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/దేవరకొండ;** హానికరమైన కెమికల్స్‌తో కూడిన వినాయకులను పెట్టడంతో పర్యావరణ కాలుష్యం పెరిగి ప్రజలకు హాని కలుగుతుందని ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించాలని వీటి వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని కలగదని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ ప్రజలకు సూచించారు. మంగళవారం స్థానిక మునిసిపల్ కార్యాలయంలో మట్టి వినాయకులను ప్రజలకు ఉచితంగా ఎంఎల్‌ఏ బాలునాయక్ అందజేశారు.

ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ సుదర్శణ్, తహశీల్దార్ మధుసూధన్‌రెడ్డి, మాజీ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీ కౌన్సిలర్లు మురళి, జయప్రకాష్, నాయకులు వెంకటేశ్వర్లు, యూనుస్, శ్రీశైలం, సైదులు, ప్రదీప్, సానిటరి ఇన్‌స్పెక్టర్ శంకర్‌గౌడ్, అసిస్టెంట్ ఇంజనీర్ రాజు, రాకేష్, శకృ, సిబ్బంది రమాకాంత్, శ్రీనాథ్, జవాన్ శరత్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు చెక్ డ్యామ్‌పై నుండి పడి వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అంబాల గ్రామ పరిధిలోని బిక్కేరు వాగులో ప్రమాదవశాత్తు పడి వ్యక్తి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం హైదరాబాద్ నేరేడుమెట్‌కు చెందిన చీర బాలరాజు(53) రెండు రోజుల క్రితం హైదరాబాద్ నుండి ఆర్టిసి బస్సులో మోత్కూర్‌కు వచ్చాడు, అక్కడి నుండి ఆత్మకూరు మండలం పారుపల్లి లోని తన అత్తగారి బావివద్ద మైసమ్మ పండుగకు అంబాల శివారు నుండి కాలినడకన వెళుతుండగా అంబాల మోదుబావిగూడెం వెళ్లే దారి మధ్యలో బిక్కేరు వాగుపై ఉన్న చెక్ డ్యాంపై నుండి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఆలేరు ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి కుమారుడు చీర నర్సింహా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తేజం రెడ్డి తెలిపారు.

# గ్రామ ప్రజలతో మమేకం

**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండల కేంద్రంలో మంగళవారం ఎంఎల్‌ఏ మార్నింగ్ వాక్ విత్ పిపుల్ కార్యక్రమంలో భాగంగా అధికారులతో కలిసి గ్రామ ప్రజలను నేరుగా కలిసి సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరికి పరిష్కరించే దిశగా ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ జనహిత మార్నింగ్ వాక్ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ బాలునాయక్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకున్న సమస్యలు తెలుసుకొని పరిష్కారం వెంటనే చూపడం కోసం కట్టుబడి పనిచేస్తున్నామని అన్నారు. ప్రజలతో కలిసి పలు వార్డులలో పర్యటిస్తూ నూతనంగా రూ. 10లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్ల నిర్మాన పనులకు శంకుస్థాపన చేశారు. ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టు పూర్తి చేస్తే చందంపేట మండలం సస్యశ్యామలం అవుతుందని రెండు సంవత్సరాలలో ప్రాజెక్టు పూర్తి చేస్తామని తెలిపారు. ప్రతి పేదకు ఇందిరమ్మ ఇండ్లు అందజేయడం జరుగుతుందని, ఇండ్లు ఇప్పిస్తామని ఎవరైనా డబ్బులు అడిగితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈకార్యక్రమంలో తహశీల్దార్ శ్రీధర్‌బాబు, ఎంపిడివో లక్ష్మీ , ఎస్ఐ లోకేష్, మండ ల అధ్యక్షులు బద్య, మాజీ ఎంపిపి సర్వయ్య, గోవింద్, సాధిక్, అనంతగిరి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు. త

# ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాలు



**ప్రజాపక్షం/డిండి:** డిండి మండల కేంద్రంలో మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పుచప్పుళ్ల నడుమ, డిజే పాటలతో బొడ్రాయి వద్దకు వెళ్ళి ఎల్లమ్మ తల్లికి భక్తి శ్రద్ధలతో బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తులు

**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్ :** జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి ప్రజల నుంచి దరఖాస్తులు స్వికరిస్తునట్లు తహసిల్దార్ అనిల్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు,18 సంవత్సరాల వయసు నుండి 59 సంవత్సరాల మధ్యన కుటుంబ పెద్ద మరణించి ఉండి కుటుంబాన్ని పోషించే బాధిత మహిళ కుటుంబానికి జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ( ఎన్ఎఫ్‌బిఎస్) బాధిత కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తారు.చనిపోయిన కుటుంబ పెద్ద 12 ఏప్రిల్ 2017 తరువాత చనిపోయిఉండాలి, వారి సంవత్సర ఆదాయం 60, వేల లోపు ఉండాలి, పై అర్హతలు కలిగి ఉన్న బాధ్యత కుటుంబాలు ఆ కుటుంబ పెద్ద మరణంతో పాటు దరఖాస్తు దారు బ్యాంకు అకౌంట్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ కాఫీలను జతపర్చి నేరుగా మండల తహశీల్దారు కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కండి



**ప్రజాపక్షం/సూర్యాపేట :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి డాక్టర్ పర్స రాంబాబు పిలుపునిచ్చారు. వినాయక చవితి సందర్భంగా మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ హన్మంతరెడ్డి, ఆర్డీఓ వేణుమాధవ్ రావు, జిల్లా ఎస్సీ కార్పోరేషన్ ఇడి శ్రీనివాస్ నాయక్ లతో కలిసి ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను వదిలి మట్టి విగ్రహాలను మాత్రమే వినియోగించాలన్నారు. పిఓపి విగ్రహాలు నదులు, చెరువులు, వాగులు, వంకలలో నిమజ్జనం చేయడం వలన జల కాలుష్యం తీవ్రస్థాయిలో పెరిగి నీటిలో జీవించే చేపలు, ఇతర జంతువులకు ప్రమాదకరమని వివరించారు. మట్టి విగ్రహాలు నీటిలో సహజసిద్ధంగానే కరిగిపోవడం వలన పర్యావరణానికి మేలు చేస్తాయని తెలిపారు. అందులో భాగంగా మున్సిపాలిటి తరపున ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేయడం శుభపరిణామమని, దీనిని అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ఇఇ కిరణ్ కుమార్, డిఇ సత్యారావు, శానటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఆర్ఓ కళ్యాణి, టిపిఓ సోమయ్య, మున్సిపల్, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని రక్షించండి



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎస్ఐ డి క్రాంతికుమార్ అన్నారు. మంగళవారం పట్టణానికి చెందిన కందగట్ల శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేసే మట్టి గణపతుల కార్యక్రమానికి క్రాంతికుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజం రసాయన కల్పిత విగ్రహరూపాల కన్నా మట్టి గణపతులను పూజించేందుకు భక్తులు ఆసక్తి చూపుతున్నారని, ఇందువల్ల వాతావరణం కలుషితం కాకుండా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని ఆయన తెలిపారు. అనంతరం ఉచితంగా మట్టి గణపతులను పంపిణీ చేసిన సేవ దృక్పథానికి కందగట్ల శ్రీనివాస్ ను ఎస్ఐ,స్థానికులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు డాక్టర్ పాల్వాయి భాస్కరరావు,ఇడుకుల్ల బిక్షమయ్య, చెరువుగట్టు దేవస్థానం మాజీ ధర్మకర్త పసునూరి శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ దేవర్శెట్టి నారాయణ, , ఆర్యవైశ్య సంఘ పట్టణ శాఖ అధ్యక్షుడు పసునూరి శ్రీనివాస్, శ్రీ వారి జాల వేణుగోపాల స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ బండారు శ్రీనివాసులు, జర్నలిస్టులు పసునూరి చంద్రశేఖర్,బండారు రాంబాబు, సారబు శీను, యువ జన నాయకులు ఇడుక్కుల సంపత్ కుమార్, గట్టు అశోక్, రాపర్తి యాదగిరి పాల్గొన్నారు.

# రూ.20వేల నగదు ప్రయోజనం



**ప్రజాపక్షం/చందంపేట:** నల్గొండ జిల్లా చందంపేట మండలం జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్ఎఫ్‌బిఎస్)ద్వారా కుటుంబ పెద్ద మరణిస్తే వారి కుటుంబానికి ఈ పథకం ద్వారా రూ. 20వేల నగదు ప్రయోజనం అందిస్తున్నదని తహశీల్దార్ శ్రీధర్‌బాబు మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 నుండి 59 సంవత్సరాల మధ్య ఉండి కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబానికి జాతీయ ప్రయోజన పథకం రూ. 20వేల లబ్దిచేకూరుతుందని, 2017 ఏప్రిల్ 12 తేది తర్వాత చనిపోయిన వ్యక్తి అయి ఉండాలని, ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్, పాస్‌ఫోటో, మరణ ధృవీకరణ పత్రం, సంవత్సర ఆదాయం రూ. 60వేలు ఉండాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు పథకానికి దరఖాస్తుచేసుకోవాలని తెలిపారు.

# సమస్యలపై దృష్టి సారించాలి

**ప్రజాపక్షం/డిండి:** కాంగ్రెస్ ప్రజా పాలనలో గ్రామాల్లో సమస్యలను పట్టించుకునే వారు కరువయ్యారని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సింకారు సైదాజీ అన్నారు.మంగళవారం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు డిండి తహశీల్దార్ శ్రీనివాస్‌గౌడ్‌కు బిజెపి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ పాలనపైన ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం కొల్పోయిందని, గ్రామాలలో ప్రజలు సమస్యలతో సతమతం అవుతున్నారని అన్నారు. డిండి బస్టాండ్ లో సిసి రోడ్డు కరువైందని చినుకు పడితే చిన్నపాటి కుంటను తలపిస్తుందని అన్నారు. మండలంలో ప్రధానంగా అనేక సమస్యలు నెలకొన్నాయని అధికారుల పాలనలో సమస్యల నిలయాలుగా గ్రామాలు తిష్ట వేశాయని అన్నారు. గిరిజన మోర్చా అసెంబ్లీ కన్వీనర్ బిక్షపతినాయక్, మండల ఉపాధ్యక్షులు సాయికుమార్, పట్టణ అధ్యక్షుడు సాయిగౌడ్, నాయకులు రేణయ్య, చిరంజీవి, గణేష్, కిట్టు, నవీన్ తదితరులు ఉన్నారు.

## నిబంధనలు తప్పనిసరి

**ప్రజాపక్షం/ సంస్థాన్ నారాయణపురం :** రానున్న వినాయక చవితి సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటయ్యే గణేష్ మండపాలపై స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో ఉత్సవ కమిటీలతో సర్కిల్ ఇన్స్పెక్టర్ రాములు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పోలీస్ అనుమతులు తీసుకోవాలని శబ్ద పరిమితుల మించకుండా మైకులు వినియోగించుకోవాలని సూచించారు. మద్యం సేవించి గణేష్ మండపాల వద్దకు వచ్చేవారిని వారించాలని, డీజేసౌండ్స్‌కుఅనుమతిలేదని ,ఎలాంటి వివాదాలు రాకుండా కమిటీ సభ్యులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. విగ్రహాల నిమజ్జన సమయంలో కూడా పోలీసులు సూచించిన మార్గదర్శకాలు అనుగుణంగా నడుచుకోవాలని కమిటీ సభ్యులను కోరారు. ప్రజలు శాంతిభద్రతలను కాపాడుతూ పండుగను సాంప్రదాయబద్ధంగా హర్షోత్సవాలుతో జరుపుకోవాలని సిఐ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జే.జగన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వినూత్న ప్రదర్శన

**ప్రజాపక్షం/ఎర్రవల్లి :** ఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ నందు విద్యార్థులు కొత్త ఆలోచనలతో బుజ్జి గణపయ్యను విద్యార్థులందరూ గణపయ్య ఆకారంలో కూర్చుని అబ్బురపరిచారు. ముఖ్య అతిథిపాఠశాల ఛైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ భారతీయులు అతి ముఖ్యమైన పండుగలలో ఇది ఒక పండుగ అని పార్వతి పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజునే వినాయక చవితి జరుపుకుంటారని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ వీర శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మధులిక రెడ్డి, ప్రిన్సిపాల్ నందిని, కేని, వైస్ ప్రిన్సిపాల్ మహిమశ్రీ , అధ్యాపక బృందం సువర్ణ, రేణుక, రుక్సానా, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రియాంక, లాలు, నరేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్ పరిశీలన




**ప్రజాపక్షం/ఉండవెల్లి :** స్థానిక సంస్థ ఎన్నికల నిర్వహణకు మండల అభివృద్ధి అధికారి తిరుపతన్న బూతు లెవల్ పోలింగ్ స్టేషన్‌లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండల పరిధిలోని బైరాపురం బసాపురం గ్రామాల్లోని పోలింగు స్టేషన్ పరిశీలించారు. సౌకర్యాలు వసతులపై పాఠశాలలోనే ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. గతంలో మాదిరిగానే విద్యుత్ సరఫరా ఫ్యాన్లు మరుగుదొడ్లు మూత్రశాలలు వృద్ధులకు ప్రత్యేక సౌకర్యాలు వంటి వాటిపై పరిశీలించి ఇబ్బందులు లేకుండా చూడాలని పంచాయితీ కార్యదర్శి ఆదేశించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పరిశీలన జరుగుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయలక్ష్మి, ఉపాధ్యాయులు పంచాయితీ కార్యదర్శి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక శిక్షణ..దేశ రక్షణకు..

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:**మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థుల ఎంపిక ప్రక్రియను 31వ బెటాలియన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు అవకాశం కల్పిస్తూ వారిలో ఔత్సాహితులను 400 మీటర్ల పరుగు, ఎత్తు, బరువు ఆరోగ్యం,రాత పరీక్ష ఆధారంగా ఎంపిక చేసినట్లు కాల్నల్ లక్షారెడ్డి తెలిపారు. ఈ ఎంపికకు 60 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు వారిలో మెరుగైన ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేయనున్నట్లు ఎంజీలు ఎన్‌సిసి ఇన్చార్జ్ డాక్టర్ మశ్చీందర్ తెలిపారు. అనంతరం కల్నల్ లక్షారెడ్డి మాట్లాడుతూ సామాజిక అంశాలపై స్ఫూహ శిక్షణ కల్పిస్తూ పాల్పంచుకునే అవకాశం ఎన్‌సిసి ద్వారా లభిస్తాయని అన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ సుధారాణి, అధికారి డా జి మచేందర్, బెటాలియన్ అధికారులు కొమ్ము మల్లయ్య, చంద్రవీర్,మాధవరావు తదితర అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీసు సూచనలు తప్పక పాటించాలి




**ప్రజాపక్షం/చివ్వెంల :** గణేష్ మండపాల నిర్వాహకులు తప్పని సరిగా పోలీసు వారి సూచనలు తప్పక పాటించాలని చివ్వెంల ఎస్ఐ వి మహేష్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. మండపాలను విద్యుత్ లైన్ల క్రింద లేదా విద్యుత్ లైన్లకు, ట్రాన్స్‌ఫార్మర్లకు దగ్గరగా ఏర్పాటు చేయరాదన్నారు. మండపాలలో ఇఎల్‌సిబి (ఎర్త్ లీకేజ్ సర్క్యూట్ బ్రేకర్), అవసరమైన యంసిబిలు ఏర్పాటు చేయాలని, మండపాల వైరింగ్‌ను లైసెన్స్ పొందిన ఎలక్ట్రీషియన్ ద్వారానే చేయించాలని తెలిపారు. వైరింగ్‌లో ఎక్కడా జాయింట్లు లేకుండా చూసుకోవాలని, కనెక్ట్ అయిన లోడుకు సరిపోయే రేటెడ్ కేబుల్ వైర్లు, సరైన ఇన్సులేషన్‌తో ఉపయోగించాలి, సర్వీస్ కేబుల్స్ హుకింగ్ చేయరాదన్నారు. విద్యుత్ వైర్లు ఇనుప పైపులకు తగలకుండా చూడాలి, అవసరమైతే తగిన ఇన్సూలేషన్ పెట్టాలని, వైర్లు నేలమీద వేయరాదు, తప్పనిసరిగా వేయాల్సివస్తే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. సరైన ఎర్తింగ్‌తో 3 పిన్ ప్లగ్‌లు ఉపయోగించాలి, మండపాల నిర్మాణంలో ఇనుప పైపులు వాడితే వాటిని ఇన్సూలేషన్ పదార్థంతో కవర్ చేయాలి, సర్వీస్ వైరు పోలుకు ఫిక్స్ చేసిన తర్వాత, సంబంధిత లైన్‌మన్ లేదా జెవిల్‌ఎం అనుమతిలేకుండా మార్పులు చేయరాదన్నారు. ఇన్వర్టర్ లేదా జనరేటర్ వాడితే రిటర్న్ కరెంట్ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ఆరుట్ల రామచంద్రారెడ్డి 40వ వర్ధంతి

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూరు మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ ఆరుట్ల రామచంద్రారెడ్డి 40వ వర్ధంతిని సిపిఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం ఆధ్వర్యంలో ఆరుట్ల రామచంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరుట్ల రామచంద్ర రెడ్డి తెలంగాణ సాయుధ పోరాటలకు పిలిపిచ్చిన నాయకుడని, భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత హైదరాబాద్ సంస్థానం నిజాం సర్కారు పరిపాలిస్తున్నప్పుడు తెలంగాణకు స్వాతంత్ర్యం రాలేదని, తెలంగాణ సాయుధ పోరాటం చేయాలని పిలుపునిచ్చిన నాయకులలో ఆరుట్ల రామచంద్ర రెడ్డి ఒక్కరు అని అన్నారు. ఉమ్మడి వరంగల్ నల్లగొండ జిల్లాల ప్రాంతాల్లో దున్నేవానికి భూమి అనే నినాదంతోఎంతో మంది భూమిలేని నిరుపేదలకు వేల ఎకరాల భూమి పంచిన నాయకుడు ఆరుట్ల రామచంద్రారెడ్డి అని కొనియాడారు.సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, మోటకొండూరు గ్రామ శాఖ సహాయ కార్యదర్శి జివికలపల్లి పాండు,రేగుపాండు, ఎండి గుంశి, ఎండి అజీ మాసాన్, కార్పోతుల సత్యనారాయణ, గిరబోయిన శ్రీశైలం,గిరబోయిన సుదర్శన్,ఎత్తరి యాదగిరి, బోగారం పాండు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణహితంగా గణేశ్ చతుర్థి జరపాలి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పర్యావరణానికి హానిచేయని మట్టితో తయారైన వినాయక విగ్రహాలనే పూజించి పర్యావరణహితంగా గణేశ్ చతుర్థి జరుపుకోవాలని విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుబ్బారావు పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మంగళవారం ఎకో గణేశుడి తయారీ పోటీలను నిర్వహించారు. మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో నిర్వహించిన ఈ పోటీల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. పోటీలతో వర్సిటీ ప్రాంగణంలో కొలాహలం నెలకొనగా.. విజేతలకు ని నగదు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో వర్సిటీ డైరెక్టర్ మాట్లాడుతూ పదిరోజుల పాటు జరిగే వినాయక నవరాత్రులలో గణపతి విగ్రహాలను కృత్రిమ ముడి పదార్థాలు వాడటం వల్ల పర్యావరణానికి తీవ్ర హాని కలుగుతుందని తెలిపారు. మనం చేసే పండుగలు, ఉత్సవాలు, కార్యక్రమాలు ప్రజలకు మేలు జరిగేలా, పర్యావరణ పరిరక్షణతో కూడుకున్నవిగా ఉండాలని సూచించారు. మన చుట్టూ ఉండే ప్రకృతే మనకు కనిపించే దైవ స్వరూమని విజ్ఞాన్స్ యూనివర్సిటీ అడ్వైజర్, రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ పూనం మాలకొండయ్య చెప్పారు.విజ్ఞాన్స్ వర్సిటీ ఆయా విభాగాల డీన్లు, డైరెక్టర్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రులలో జాగ్రత్తగా ఉండాలి

**ప్రజాపక్షం/భూదాన్‌పోచంపల్లి:**ఎలాంటి అవాంఛనికి సంఘటనలు జరగకుండా నిర్వాహకుల దేనని భక్తి ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని పోచంపల్లి ఎస్సై భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఇంజన్ రెడ్డి ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి ఏ ఈ శ్రీనివాస్ నిర్వాహకులను కోరారు. వినాయక చవితి సందర్భంగా మండల వ్యాప్తంగా వివిధ మండపాలపై గణపతులను ప్రతిష్టిస్తున్న నేపథ్యంలో వివిధ యువజన సంఘాల,కుల సంఘాల నాయకులు, ఉత్సవ కమిటీ నాయకులను గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసుకునే అందరితో సోమవారం బాలాజీ ఫంక్షన్ హాల్ లో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వాహకుల సూచనలు విన్న తర్వాత వారు మాట్లాడుతూ మండపాలలో విగ్రహాలను ఏర్పాటు చేసుకునీ నిమజ్జనం అయ్యేంతవరకు ప్రతి ఒక్కరూ ప్రతిక్షణం ఎలాంటి సంఘటనలు ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూసుకోవలసిన బాధ్యత నిర్వాహకులదే అని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరు ఆన్లైన్ ద్వారా పోలీస్ డిపార్ట్మెంట్ సూచించిన ఫారంను పూర్తి చేసుకొని అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు. వివరాలను బట్టి పోలీసుల విధులను కేటాయించడం సులభంగా ఉంటుందని చెప్పారు.వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా అన్ని శాఖల ఉన్నతాధికారులు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇరిగేషన్ ఏఈ, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, ఏ ఎస్ ఐ శంకర్, కానిస్టేబుల్స్ శ్రీను, షరీఫ్ పోలీసులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు బాసట



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** దివంగత సిబ్బంది కుటుంబాలకు బాసటగా పోలీసుభద్రత స్కీమ్ బాసటగా నిలుస్తుందని జిల్లా ఎస్పి కె నరసింహ అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో తిరుమలగిరి పోలీసు స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న రమేష్ రాథోడ్ అకాల మృతి చెందగా వారి కుటుంబానికి పోలీసు భద్రత స్కీం నగదు చెక్కును జిల్లా ఎస్పి అందజేసి మాట్లాడారు. పోలీసు శాఖలో పనిచేస్తూ అకాలంగా ప్రాణాలు కోల్పోయిన సిబ్బంది కుటుంబాలను పోలీసు శాఖ అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి మంజుభార్గవి, పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్, బరోసా సెంటర్ మహిళా ఎస్సై మౌనిక ఉన్నారు.

## ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/చివ్వెంల :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మంజూరైన లబ్ధిదారునితో కలిసి నిర్మాణ పనులకు ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి భూమి పూజ చేశారు. చివ్వెంల మండల కేంద్రంలోని వేముల నవ్య ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ సకాలంలో ఇళ్లు పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ.5లక్షల ఆర్థిక సహాయం పొందాలని కోరారు. త్వరగా ఇండ్లను నిర్మాణం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్, జిల్లా, మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చంద్రమౌలీగౌడ్ సేవలు అపూర్వం

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మచ్చ చంద్రమౌళి గౌడ్ సేవలు మరువలేనివని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వం విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని చీకటి మామిడి గ్రామంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రమౌళి చేసిన సేవలు మరువలేనివని ఆయన కొనియాడారు. ఆయన భౌతికంగా లేకపోయినా ఆయన చేసిన సేవలు మనతోనే ఉన్నాయని ఆయన అన్నారు. ఆయనతోపాటు ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్యగౌడ్, గొంగడి సునీత మహేందర్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, పాల్గొని ఆయనకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు పలువురు నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మండలంలోని కొరటికల్ గ్రామ మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తం తండ్రి పెండెం లక్ష్మీ నారాయణ ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.బిఆర్ఎస్ నాయకులు కట్టేకోల ప్రభాకర గౌడ్ ప్రమాదవశాత్తు మరణించగా వారి నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో పాటు తాజ మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్,యాస ఇంద్రా రెడ్డి, కోరే బిక్షపతి, బీఆరెస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు,మహేశ్వరం మధుసూదన్,బెజ్జరబోయిన లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్:** చందుపట్ల పిఏసిఎస్ సంఘము పరిధిలోని బండసోమారం గ్రామ సభ్యుడు రావి సత్తిరెడ్డి (80) అనారోగ్యంతోబాధపడుతూ మృతి చెందాడు. వారి కుటుంబ వారసులకు రూ.30 వేలను సంఘం సభ్యుల డివిడెండ్ నిధి నుండి ఛైర్మన్ మందడి. లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు శ్రీమతి భుర్గా సౌజన్య లక్ష్మారెడ్డి, పెద్దింటి మల్లారెడ్డి, సంఘ సిబ్బంది సీఈఓ నల్లమాసు రాములు, గాదెరాజు సత్తయ్య, ముస్కు నవీన్ కుమార్ రెడ్డి, సభ్యులు,రైతులు పాల్గొన్నారు.

# కాపురానికి తీసుకెళ్లడం లేదని ధర్నా

**ప్రజాపక్షం/నలగొండ టౌన్:** కట్న కానుకలు స్వీకరించిన ఓ భర్త పెళ్లయిన మూడు నెలల నుండి భార్యను కాపురానికి తీసుకెళ్లడం లేదని భర్త ఇంటి న్యాయం కోసం పట్టణంలోని మునుగోడు రోడ్‌లో గల హనుమాన్ నగర్‌లో తన భర్త ఇంటి ఎదుట మంగళవారం ధర్నాకు దిగింది. బంధువులతో కలిసి తనకు న్యాయం చేయాలంటూ వేడుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం త్రిపురారం మండలంలోని బెజ్జికల్ గ్రామమని తనను నల్లగొండ పట్టణానికి చెందిన లకడాపురం సత్యనారాయణ కుమారుడు మహేందర్ తో ఆరునెలల క్రితం వివాహం జరిగిందని తెలిపారు. వివాహం జరిగిన రెండుమూడు నెలల నుండి తన అత్త సైదమ్మ,ఆడబిడ్డ శ్రీలత ల చెప్పుడు మాటలతో వివిధ కారణాలతో తన భర్త మహేందర్ తనను ఇబ్బందులకు గురిచేస్తూ కాపురానికి తీసుకెళ్లడం లేదని వెల్లడించింది. ఈ విషయంపై త్రిపురారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పెద్ద మనుషుల సమక్షంలో పరిష్కరించుకోవాలని సూచించారని తెలిపారు. అయితే ఇరుకుటుంబాల సభ్యుల వాదనలు విన్న పెద్దమనుషులు వివాహ సమయంలో తాము ఇచ్చిన బంగారు ఆభరణాలు, వరకట్నం తిరిగి ఇవ్వాలని తీర్మానించగా అవి ఇవ్వకుండా తనను కాపురానికి తీసుకెళ్లకుండా తన భర్త తప్పించుకొని తిరుగుతున్నాడని తెలిపింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తన జీవితంతో చెలగాటం ఆడుతున్న భర్త మహేందర్ ని అతని కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని బాధితురాలు కోరారు.



## దుబ్బాక రాంమల్లేష్ జ్ఞాపకార్థంగా అన్నదానం

**ప్రజాపక్షం/నార్కెట్ పల్లి:** నార్కెట్ పల్లి మాజీ ఉపసర్పంచ్ గా, వార్డు మెంబర్ గా సేవలను అదించి నిరుపేదల గుండెల్లో ఆశాజ్యోతిగా వెలుగుతున్న దుబ్బాక రాం మల్లేష్ జ్ఞాపకార్థంగా సతీమణి కళమ్మ భిక్షాటన చేసే వారికీ,నిరుపేదలకు, బాటసారులకు,నిస్సహాయులకు 100మందికి మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా 362 రోజున అన్నదానం చేశారు.ఈ సందర్బంగా దుబ్బాక కళమ్మ మాట్లాడుతూ తన భర్త ప్రజలకు తను ఉన్నని రోజులు ప్రజలతోనే మమేకమై చాల మంది కి సహాయ పడ్డారన్నారు. ఈ అన్నదానం రూపంలో మరోసారి నిరుపేదల ఆకలి రూపంలో వెలిగినందుకు మా కుటుంబం మొత్తానికి ఎంతో సంతోషాన్ని కలిగించిదంటూ, మనం స్వచ్ఛంద సంస్థ కి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో తల్లి దుబ్బాక అంజమ్మ,కొడుకు దుబ్బాక అరుణ్,తమ్ముళ్లు మరదళ్లు శ్రీధర్,పావని,నరేష్,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## అవకతవకలపై ఫిర్యాదు

**ప్రజాపక్షం/మర్రిగూడ :**మర్రిగూడ మండలం కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రిన్సిపాల్ గా వ్యవహరిస్తున్న శివ స్వరూప రాణి పాఠశాల అభివృద్ధి విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిన నిధులను దుర్వినియోగం చేసిన అవకతవకలపై పీఆర్ఆర్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ చైర్మన్ చెల్లం పాండురంగారావు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ మండలం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యాభివృద్ధి కోసం తన వ్యక్తిగతంగా కూడా స్పందిస్తూ చేయూతనందిస్తున్న శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందించి శివ స్వరూప రాణి పై అనేక ఫిర్యాదులు వస్తున్నాయి తక్షణమే సస్పెండ్ చేయాలని డైరెక్టర్ నవీన్ నికోలస్ తో మాట్లాడి ఆదర్శ పాఠశాలను అభివృద్ధి పరచాలని ఆలోచనతో చొరవ చూపించడం అభినందనీయమన్నారు.

## యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలి



**ప్రజాపక్షం/నల్లగొండ(దామరచర్ల):** వీర్లపాలెం లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నెలకొల్పబడుతున్న యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో భూములు ఇండ్లు కోల్పోయిన వారితోపాటు స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని సిపిఐ మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం దామరచర్ల మండల కేంద్రంలో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో వైటిపిఎస్ ఏర్పాటుకు దామరచర్ల వ్యాప్తంగా ఉన్న ప్రజల అభిప్రాయం సేకరించి ప్లాంటు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యుత్ కేంద్రం పూర్తి కావస్తున్న నేపథ్యంలో కేవలం భూములు ఇల్లు కోల్పోయిన వారి తోపాటు మండల వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.బిఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాల క్రితం చేయలేని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క చొరవ తో 325 మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వడం హర్షనీయమని అన్నారు. ఇదేవిధంగా ప్రస్తుత ప్రభుత్వం స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి వారిని ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు జమ్ముల కోటయ్య,గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దీరావత్ లింగా నాయక్,భాగం శేషయ్య, కొమ్ము రాజేష్,శుద్ధ బోయిన రాములు, రామ్మూర్తి వర్మ,సాయి కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## వినాయకచవితి శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/డిండి:** డిండి గ్రామ, మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన డిండి గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మత్స్యకార సొసైటి డిండి ప్రాజెక్టు చైర్మన్ మేకల సాయమ్మ కాశన్న ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నాలను తొలగించి, విజయాలనందించి ప్రజలందరికి ఈ వినాయక చవితి సందర్భంగా సుఖ సంతోషాలను అందించాలని గణనాధున్ని వేడుకున్నారు. ఈ వినాయక చవితి నవరాత్రులను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన కోరారు. మంటపాల వద్ద ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు.

## మేకల దొంగల ముఠా అరెస్టు..26 నేరాలలో ప్రమేయం




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఖరీదైన కార్లలో రాత్రి సమయాలలో మేకల దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగల ముఠాలను జిల్లా పోలీసులు అరెస్టు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ తెలిపారు. మంగళవారం నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంతర్ జిల్లా దొంగలు నాలుగు ముఠాలుగా ఏర్పడి మేకల దొంగతనాలకు పాల్పడుతున్న మొత్తం 16 మంది సభ్యులు అరెస్ట్ చేయడం జరిగిందని వీరుమొత్తం 26 నేరాలలో 200లకు పైగా మేకలను దొంగిలించిన ముఠా సభ్యులుగా గుర్తించడం జరిగిందని తెలిపారు.వీరివద్ద నుండి రెండులక్షల నలబై ఆరు వేల రూపాయల నగదు, 2 లక్ష డెబ్బైయిదు వేల రూపాయల విలువ గల 22 గొర్రెలు అదేవిధంగా 47 లక్షల విలువ గల 8 కార్లు సీజ్ స్వాధీనం చేసుకొని సీజ్ చేయడం జరిగిందని వివరించారు.పట్టుబడిన నేరస్థులు జిల్లాలో మొత్తం 15 చోట్లు, రాచకొండ, సైబరాబాద్, మహబూబ్ నగర్, నాగర్కర్నూల్ జిల్లాల పరిధిలో 10 చోట్ల మేకల దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. ఈ ముఠా సభ్యులను డి.ఎస్.పి. .కె.శివరాం రెడ్డి పర్యవేక్షంలో పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన, నల్లగొండ సిసిఎస్ ఇన్స్పెక్టర్ ఎమ్.జితేంధర్ రెడ్డి, యం.నాగభూషణ్, కె.కొండల్ రెడ్డి, ఇన్స్పెక్టర్ శాలిగౌరారం,నార్కట్ పల్లి సిఐ కె.నాగరాజు,ఎస్ఐలు శివ కుమార్,విజయ్ కుమార్,రవి,రవి కుమార్, సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన గిరి, వహీద్ పాషా, సూఫియాన్ అలీ,రామ్ ప్రసాద్,నాగరాజు, అక్తార్, మహేశ్,వెంకట్ రామ్,సాయిలను జిల్లా ఎస్పీ. ప్రత్యేకంగా అభినందించి ప్రశంశా పత్రాలు అందజేసి రివార్డును ప్రకటించారు.

## మట్టివినాయకులను పూజిద్దాం
### ఎంఎల్ఏ బాలునాయక్



**ప్రజాపక్షం/దేవరకొండ:** కెమికల్స్‌తో కూడిన వినాయకులను పెట్టడంతో పర్యావరణ కాలుష్యం పెరిగి ప్రజలకు హాని కలుగుతుందని, ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించాలని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ ప్రజలకు సూచించారు. మంగళవారం స్థానిక మునిసిపల్ కార్యాలయంలో మట్టి వినాయకులను ఎంఎల్ఏ బాలునాయక్ అందజేశారు.మునిసిపల్ కమిషనర్ సుదర్శన్, తహశీల్దార్ మధుసూధన్‌రెడ్డి, మాజీ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, మాజీ కౌన్సిలర్లు మురళి, జయప్రకాష్, నాయకులు వెంకటేశ్వర్లు, యూనుస్, శ్రీశైలం, సైదులు, ప్రదీప్, సానిటరి ఇన్స్పెక్టర్ శంకర్‌గౌడ్, అసిస్టెంట్ ఇంజనీర్ రాజు, రాకేష్, శక్కు, సిబ్బంది రమాకాంత్, శ్రీనాథ్, జవాన్ శరత్ పాల్గొన్నారు.

## విద్య సర్వతో ముఖాభివృద్ధికి సాధనం

**ప్రజాపక్షం/వేములపల్లి:** మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల 2024–2025 విద్యా సంవత్సరంలో పదోతరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను ప్రిన్సిపాల్ జి.దీనా సుజాత ఘనంగా సన్మానించినట్లు తెలిపారు.ఆమె మాట్లాడుతూ విద్య వ్యక్తిగత సామాజిక వృద్ధికి సర్వతోముఖాభివృద్ధికి ప్రాథమిక సాధనమని, విద్య సామాజిక ఐక్యతను పెంపొందిస్తున్నదని అన్నారు. విద్యార్థులను ఉద్దేశించి ఈ గత సంవత్సరం పదో తరగతి పరీక్షలలో వై .భవిత 503 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో,యస్.ఇందుప్రియ 499 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారని తెలుపుచూ, విద్యార్థుల కృషికి సహకరించిన తల్లిదండ్రులు నాగయ్య, సరిత, ఉపేందర్,అరుణలను సన్మానించారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ విద్యార్థులకి నాణ్యమైన గుణాత్మక విద్యను అందిస్తూ సాంస్కృతిక,క్రీడా రంగాల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తున్న ప్రిన్సిపల్ తీరు ప్రశంసనీయమని కొనియాడారు. విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మదర్‌థెరిసా సేవలు అపూర్వం

**ప్రజా పక్షం/నలగొండ టౌన్:**అనాథలను అభాగ్యులను కుష్టు వ్యాధితో బాధపడిన వారిని అనేక రోగములతో ఇబ్బంది పడ్డవారిని తను దగ్గరకు తీసుకొని తన కుటుంబీకుల్లాగా భావించి వారికి సేవలు చేసినటువంటి ఒక గొప్ప మహనీయులు మదర్ థెరిసా అని నల్లగొండ డిఎస్పి కె.శివరాంరెడి, ఐఎంఏ మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఏ సిహెచ్ పుల్లారావు కొనియాడరు. మదర్ థెరిసా 115వ జయంతి ఘనంగా స్థానిక మదర్ థెరిసా హోంలో విగ్రహానికి పూలమాలతో సత్కరించారు. వారు మాట్లాడుతూ ఎక్కడో విదేశాలలో పుట్టి మన భారతదేశానికి వచ్చి దేశానికి చెందిన రోమన్ కాథలిక్ సన్యాసిని. భారతదేశ పౌరసత్వం పొంది మిషనరీస్ ఆఫ్ ఛారిటీని భారతదేశంలోని కలకత్తాలో, 1950 లో స్థాపించింది. డాక్టర్‌ఏపి ఖాన్,పసల శౌరయ్య,రిటైర్డ్ బ్రాంచ్ మేనేజర్ జేమ్స్, షరీఫ్,సిస్టర్స్ పాల్గొన్నారు.

## పూజలకు సిద్ధమైన జొజ్జగణపయ్యలు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నవరాత్రులు పూజలు అందుకున్నందుకు జొజ్జగణపయ్య సిద్ధమైనారు. వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రతి పల్లె,పట్టణం,తండా,కాలనీ,గల్లీలలో గణనాధుని కొలిచేందుకు మండపాలను నెలకొల్పారు. కృష్ణాష్టమి నుండి గణనాధుని పూజించేందుకు ఉత్సవ సమితి సభ్యులు భక్తుల నుండి విరాళాలు సేకరించి ఆ ప్రాంత భక్తులను ఆకట్టుకునే విధంగా గణనాధుని తీసుకొస్తున్నారు.బుధవారం నుండి గణేష్ నవరాత్రులు ప్రారంభ ప్రారంభం కానున్న నేపథ్యంలోఉత్సవనిర్వహకులు తమకు నచ్చిన బొమ్మలను ఎంచుకుని అడ్వాన్సులు ఇస్తున్నారు. విగ్రహం తయారు దారులు ఇంకా బొమ్మలకు మెరుగులు దిద్దుతున్నారు.పట్టణంలోని దేవరకొండ రోడ్, బిటిఎస్ కలెక్టరేట్ హైదరాబాద్ రోడ్‌లో తయారీ దారులు వినాయకులను రంగు రంగుల ఆకృతుల్లో రూపొందించి అమ్మకానికి సిద్దంగా ఉంచారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఉత్సవ సమితి సభ్యులు మట్టి విగ్రహాలపై మక్కువ చూపుతూ మట్టి విగ్రహాలని ఎక్కువ శాతం కొనుగోలు చేసేందుకు చొరవచూపుతున్నారు అదేవిధంగా వివిధ స్వచ్ఛంద సంస్థలు రాజకీయ పార్టీల నాయకులు ఆయా ప్రాంతాలలో మట్టి విగ్రహాలను పూజించాలని ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. ఇంట్లో ఏ ఒక్క శుభకార్యం జరిగినా మొదటగా వినాయకున్నే కొలుస్తారు. వినాయక చవితి పండుగ వచ్చిందంటే యువకుల్లో ఉత్సాహాన్ని నింపుతుంది.

## వరద కాల్వను నిర్మించాలి

**ప్రజాపక్షం/ రామన్నపేట:** రామన్నపేట సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వే సందర్భంగా సీపీఎం మండల కార్యవర్గ సభ్యులు కందుల హనుమంత, కార్యదర్శి మునికుంట్ల లెనిన్‌లు మాట్లాడుతూ సాకలికుంట నుంచి ఆసుపత్రి వరకు వరద కాల్వ నిర్మించాలని, నేతాజీ క్లబ్ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా చుట్టు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, అన్ని వార్డుల్లో చేతిపంపులను పునరుద్ధరించాలని, పద్మశాలి కాలనీలో మంచినీటి సమస్య పరిష్కరించాలని, సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యను పరిష్కరించి పందుల బెడద లేకుండా, ప్రజలు రోగాల బారిన పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు బావండ్లపల్లి బాలరాజు, గొరిగె సోములు, తరిగొప్పుల వెంకటరెడ్డి, పల్లె లింగస్వామి, సల్లచిన్న రాజు, సురేష్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : సర్వ విఘ్నాలను తొలగించే గణనాథున్ని పూజించేందుకు ప్రజలు, భక్తులు సిద్ధపడుతున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే పలువురు గణేష్ విగ్రహాలను సిద్ధం చేసుకున్నారు. నవరాత్రుల పాటు స్వామివారిని జైజై గణేషా అంటూ పూజించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా గణేష్ ఉత్సవ కమిటీలు మండపాలు సిద్ధం చేశారు. ఈ మండపాల్లో నవరాత్రుల పాటు స్వామి పూజలు అందుకోనున్నారు. పూజలో ఉపయోగించే పాలవెల్లి, పత్రి కోసం భక్తులు ఎగబడుతున్నారు. కొత్తగూడెం, భద్రాచలం, మణుగూరు, ఇల్లెందు, అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రాల్లోని అన్ని మండలాల్లో విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. అదే విధంగా పలు స్వచ్ఛంద సేవా సంస్థలతో పాటు పాఠశాలల్లో మట్టితో తయారు చేసిన చిన్నచిన్న వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.

### నవరాత్రుల కోలాహలం...

తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకునే గణపయ్య మండపాల్లో కోలాహల వాతావరణం నెలకోనుంది. భజనలు, పూజలు, ప్రత్యేక పూజలు భక్త కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరగనున్నాయి. గతంలో వినాయక చవితి వచ్చిందంటే పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేవారు. ఇప్పుడు ఆ పద్ధతికి దాదాపుగా స్వస్తి పలికారు.

### రసాయ విగ్రహాల అమ్మకాలు...

పర్యావరణానికి హాని చేసే రసాయ విగ్రహాలను జిల్లాలో పలు చోట్ల విక్రయిస్తున్నారు. వాటిని నియంత్రించేందుకు ఎవ్వరూ ముందుకు

**- ముస్తాబవుతున్న పందిళ్లు**
**- నిబంధనలు తప్పనిసరి**



రావడం లేదు. ఉత్సవ కమిటీలు కూడా పోటీ పడి మరీ పెద్దపెద్ద విగ్రహాలను ప్రతిష్టిస్తున్నారు. పర్యావరణ హితం కోసం పాటుపడాల్సిన వారు అందుకు భిన్నంగా ప్రవర్తిస్తుండటంతో పలువురు నొచ్చుకుంటున్నారు. ఇదిలా ఉండగా పలు చోట్ల మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నారు. మట్టి విగ్రహాల పై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.

### నిబంధనలు తప్పనిసరి...

వినాయక చవితి సందర్భంగా ఉత్సవ కమిటీలతో సమావేశం ఏర్పాటు చేసిన పోలీస్ అధికారులు నిబంధనల ప్రకారం నడుచుకోవాలని సూచించారు.

* నిర్వాహకులు తప్పని సరిగా పోలీస్ అనుమతి తీసుకోవాలి.
* ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా పందిళ్లు ఉండాలి.
* ఉత్సవాల సందర్భంగా ఊరేగింపుల కోసం పోలీస్ అనుమతి తప్పనిసరి.
* మండల వద్ద లౌడ్ స్పీకర్లు, డీజేలు పెట్టరాదు. రాత్రి 10 గం. నుండి ఉదయం 6 గం. వరకు మాత్రమే మైకులు వాడాలి.
* వినాయక మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.
* ఊరేగింపు సమయంలో ఇతర మతాలకు వ్యతిరేకంగా నినాదాలు చేయరాదు. ఊరేగింపు సమయంలోనూ, మండపాల వద్ద ఎలాంటి బాణాసంచా కాల్చరాదు. ఊరేగింపు సమయంలో కర్రలు, ఆయుధాలు వాడరాదు.
* వినాయక మండపాల వద్ద అనుచిత ప్రదర్శనలు నిర్వహించకూడదు.
* నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయి.

# మట్టి గణపతులే మేలు

**- పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్**



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : మట్టి గణపతులే మేలని, వినాశకర రసాయన విగ్రహాలు వాడటం ద్వారా పర్యావరణానికి పెనుముపు పొంచి ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం కాలుష్య నియంత్రణ మండలి పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ హితం అందరి బాధ్యతని, ఇదే భవితారల భవిష్యత్ కోసం చేయాల్సిన పెద్ద యుద్ధం అన్నారు. ప్రతీ ఒక్కరూ ప్ర కృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆద్వర్యంలో కొత్తగూడెం, పాల్వంచలలో సుమారు 2వేల మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు.

# ప్రభుత్వాస్పత్రి వైద్యులపై ఎంఎల్‌ఏ ఆగ్రహం



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : కొత్తగూడెం ప్రభుత్వాస్పత్రి వైద్యులపై ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆస్పత్రి ప్రాంగణానికి ఆకస్మికంగా చేరుకున్న ఆయన ఆస్పత్రి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించి వైద్యులను పలిచి ఇదేమి పరిశుభ్రతా అంటూ మండిపడ్డారు. ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని పలు సార్లు చెప్పామని, పరిసరాల పరిశుభ్రత కోసం ప్రత్యేక ఏర్పాటు చేసినప్పటికీ ఇలాంటి పద్ధతుల్లో ఉండటం మంచిది కాదన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు పలు సార్లు తన దృష్టికి వచ్చిందని, పద్దతి మార్చుకోవాలంటూ హెచ్చరించారు. సిబ్బంది పనితీరు, పద్దతుల వద్ద చెడ్డపేరు వస్తుందని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. చిన్న చిన్న కేసులను కూడా వేరే ప్రాంతాలకు రిఫర్ చేస్తున్నట్లు పలు ఫిర్యాదులు అందుతున్నాయని, జిల్లా ఆస్పత్రికి వచ్చే రోగులను వేరే ప్రదేశాలకు రిఫర్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని, ఇక్కడి సిబ్బంది రోగులకు పరిశీలించి పరీక్షించాలి కదా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులు చేస్తున్నామంటే దానిలో నిబంధత ఉండాలని, మొక్కుబడి ఉద్యోగాలు చేసే వారు ప్రజల మన్ననలు పొందడం కష్టం అన్నారు. ఇకనైనా పద్దతి మార్చుకుంటే మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఏ వెంటే సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎకెసే సాబీర్ పాషాతో పటు పలువురున్నారు.

# పత్తాలేని ప్రత్యేక అధికారులు..?

**-గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం**
**-కనిపించని పాగింగ్**
**-రోగాల బారిన పడుతున్న ప్రజలు**

ప్రజాపక్షం/వైరా: వైరా మండలంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పదవీ కాలం ముగిసిన తర్వాత ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీకి ఒక ప్రత్యేక అధికారిని కేటాయించి బాధ్యతలు అప్పగించింది. అయితే ప్రత్యేక అధికారులు ఎక్కడ గ్రామపంచాయతీలో పర్యటించిన సందర్భాలు లేవనే చెప్పవచ్చును. పేరుకే ప్రత్యేక అధికారులు తప్ప కేరాఫ్ ఎక్కడో తెలియని పరిస్థితి. గ్రామాల్లో దయనీయ పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఎక్కడబడితే అక్కడ పారిశుద్ధ్య తాండవిస్తుంది. నిధులు దుర్వినియోగం చేస్తున్నారు. కాని నెలలు గడుస్తున్న ప్రత్యేక అధికారులు అటువైపు కనుచూపు మేరకు కూడా కనిపించడం లేదనేది గ్రామ ప్రజల వాదన. అసలు ప్రత్యేక అధికారులను ప్రభుత్వం దేనికి కేటాయించింది. స్థానిక సంస్థల ఎన్నికలు అయిపోయిన సర్పంచ్ పదవీకాలం అయిపోయిన తర్వాత పరిపాలనకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా గ్రామాల్లో సమస్యలు తలెత్తకుండా ఉండేందుకే ప్రత్యేక అధికారులను కేటాయించడం జరిగింది. కాని ఇప్పుడు ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా ఎక్కడ ఏ ప్రత్యేక అధికారి పనిచేయడం లేదు. అధికారులకు పూర్తిగా గ్రామపంచాయతీలపై పట్టులేదని చెప్పవచ్చును. ఎందుకు అంటే ప్రతి గామంలో డ్రైనేజీల్లో నీటి నిల్వతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పారిశుద్ధ్యం ఎక్కడబడితే అక్కడ తాండవిస్తుంది. అసలే




వర్షాలు కురుస్తున్నాయి. జ్వరాల బారిన పాడిన ప్రజలు పడుతున్నారు. పంచాయతీల్లో ఎక్కడ పాగింగ్ చేసిన సందర్భం కనిపించడం లేదు. బ్లీచింగ్ కూడా చల్లడం లేదు. దీనికి బాధ్యత ఎవరిది. ప్రత్యేక అధికారులదా, పంచాయతీ సెక్రటరీలదా, ఒక్కసారి జిల్లా అధికార యంత్రం ఆలోచించాలి. వైరా మండలంలో ఇప్పటికే జ్వరాలు విపరీతంగా వైరా మండలంలో ఇప్పటికే జ్వరాలు విపరీతంగా నమోదు అవుతున్నాయి. అధికార యంత్రాంగం అప్రమత్తం కాకపోతే ప్రజలు మరింత జ్వరాల బారిన పడే ప్రమాదం ఉంది. అసలు ప్రత్యేక అధికారులు పాలనపై ఎందుకు దృష్టి సారించడం లేదు. ఒక్కసారి జిల్లా కలెక్టర్ వైరా మండలంలోని ప్రత్యేక అధికారుల పరిపాలనపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# రామాలయం ఇఓగా దామోదర్ రావు

**- ప్రస్తుత ఇఓ రమాదేవి బదిలీ**



ప్రజాపక్షం/భద్రాచలం : భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థానం కార్యనిర్వాహణాధికారిగా కే దామోదర్ రావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దామోదర్ రావు గత నెల వరకు భద్రాచలం రెవెన్యూ డివిజనల్ అధికారిగా విధులు నిర్వహించారు. ఇప్పటి వరకు పనిచేసిన ఎల్ రమాదేవిని బదిలీ చేశారు. ఆమె 2023 ఫిబ్రవరిలో రామాలయం ఇఓగా విధుల్లో చేరారు. పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఆమె ఆలయంలో పలు సంస్కరణకు శ్రీకారం చుట్టారు. దీంతో ఆలయ పరిపాలన గాడిలో పడటమే కాకుండా ఆదాయం కూడా గననీయంగా పెరిగింది. మరో ప్రక్క రామాలయ భూములను కాపాడేందుకు ఆమె చూసిన చొరవ దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది.

# పారిశుద్ధంపై దృష్టి సారించండి



ప్రజాపక్షం/నేలకొండపల్లి : గ్రామాలలో పారిశుద్ధం పై దృష్టి సారించాలని బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ అధికారులను కోరారు. మండలం లోని చెరువు మాధారం లో మంగళవారం పారిశుద్ధంను పరిశీలించారు. అధ్వానంగా ఉన్నా డ్రైయినేజీలను, పేరుకపోయిన చెత్తచెదారం ను పరిశీలించారు. పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం స్థానిక పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పారిశుధ్యం లోపించటం వలన ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారని అన్నారు. ఏ వీధి చూసిన ఏముంది గర్వకారణం అన్నట్లు గా వీధులన్ని కంపు కొడుతున్నాయని అన్నారు. గ్రామాలలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంచార్జీ గెల్లా నాగసాయి, మండల ప్రదాన కార్యదర్శి మలెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, మండల ఉపాధ్యాక్షుడు కొండా హర్షవర్ధన్, అల్లి భూలక్ష్మి, పురాణం దివాకర్, కళ్యాణం నాగేశ్వరరావు, కందరబోయిన వెంకటరమణ, లక్ష్మినారాయణ, బానోత్ శ్రీను, గెల్లా మధు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి



ప్రజాపక్షం/నేలకొండపల్లి: తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ను వెంటనే ఏర్పాటు చేయాలని జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రఫుల్ రాంరెడ్డి డిమాండ్ చేశారు. మండలం లోని కొత్తకొత్తూరు లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో అమరవీరులైయ్యారని అన్నారు. వారి జ్ఞాపకాలుగా 100 ఎకరాలలో స్మృతి వనం ను ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్నికల మేనిఫస్టో లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలంతో పాటు ఇంటిని మం జూరు చేయాలని కోరారు. ఉద్యమకారులకు పెన్షన్. ఆరోగ్య కార్డులు, బస్ *పాసులు అందించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు గానే హామీలు అమలు చేయాలని కోరారు. రాహుల్, ఖర్గే, సీఎం, మంత్రులను కలిసి తమ న్యాయమైన డిమాండ్ల ను అసెంబ్లీలో ప్రకటించాలని కోరారు. ఉద్యమకారుల హక్కుల సాధన కోసం మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దశల వారీ పోరాటాలు చేసేందుకు జేఏసీ ఆధ్వర్యంలో అన్ని జిల్లాలలో కమిటిలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ తులాజారెడ్డి, ఉపాధ్యాక్షుడు బీ. మోహన్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు, తీగ రాములు, వడ్డె జగన్, కృష్ణమూర్తి,వి.బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఐటిడిఏ పిఓను కలిసిన గ్రంథాలయ చైర్మన్

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : భద్రాచలం ఐటిడిఓ పిఓను జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసువులేటి వీరబాబు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని గ్రంథాలయ తీరును చర్చించిన ఆయన దుమ్ముగూడెం మండలంలోనూతన గ్రంథాలయ స్థలం, భవన నిర్మాణం సహకరించాలని పిఓను కోరారు. దీనిపై స్పందించిన పిఓ స్థల సేకరణకు కృషి చేస్తామని, ఏజెన్సీ ప్రాంతాల్లో గల గ్రంథాలయలకు పుస్తకాలను సైతం అందిస్తామని హామీ ఇచ్చారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గ్రంథాలయ అభివృద్ధికి ఐటిడిఏ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. అనంతరం చైర్మన్ పిఓకు షాలువా కప్పి సత్కరించారు.